
# దీపికా మెడపై వెరైటీ టాటూ..

**- అర్థం ఏంటో తెలిస్తే షాక్ అవుతారు**



బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెకు ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. పాన్ ఇండియాల్లో కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఈ ముద్దుగుమ్మకు ఫాలోయింగ్ భారీగానే ఉంది. హిందీలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది దీపికా ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాల స్పీడ్ తగ్గించింది.బాలీవుడ్ హీరో రణవీర్ సింగ్ ను దీపికా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంటకు ఓ కూతురు కూడా ఉంది. పెళ్లి తర్వాత కూడా దీపికా సినిమాలు చేసి ఆకట్టుకుంది. ఇక గర్భం దాల్చిన సమయంలోనూ ఆమె సినిమాలు చేసింది. ప్రభాస్ నాటింషన్ కల్కి సినిమాలో నటించింది దీపికా.ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమాకు అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. కేవలం బాలీవుడ్, టాలీవుడ్ లోనే కాదు ఈ అమ్మడు హాలీవుడ్ లోనూ సినిమాలు చేసి అక్కడ అభిమానులను సొంతం చేసుకుంది. అలాగే ఈ మధ్య ఆస్కార్ అవార్డ్స్ వేడుకలలో హోస్ట్ గా చేసింది దీపికా.కాగా దీపికా సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. అయితే దీపికా మెడపై ఉన్న టాటూ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. దాని అర్థం ఏంటా అని చాలా మంది ఆరా తీస్తున్నారు. ఓల్డ్ టాటూ అయినప్పటికీ ఇప్పుడు మరోసారి దాని గురించి నెటిజన్ చర్చించుకుంటున్నారు.ఆమె మెడపై ’82లీజు’ అనే టాటూ ఉంది. దీంతో ’82లీజు అంటే ఏమిటీ ? అని ఆరాలు తీస్తున్నారు నెటిజన్స్. ’82లీజు అంటే దీపికా మొదలుపెట్టిన స్కిన్ కేర్ బ్రాండ్. ఆ మధ్య ఆమె జిగర్ షా అనే స్కిన్ కేర్ బ్రాండ్ స్థాపించిన సంగతి తెలిసిందే. 2022 నవంబర్ నుంచి ఈ బ్రాండ్ నుంచి చర్మ సంరక్షణ ఉత్పత్తులు మార్కెట్లోకి రావడం ప్రారంభించాయి. అలా తన సొంత బ్రాండ్ ను దీపికా మెడపై టాటూల వేసుకోవడం చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు.

# సౌందర్య సినిమాతోనే డబ్బంతా పోయింది..

**- కానీ ఆ మూవీ వల్లే తలరాత మారింది**



ప్రముఖ టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు డిస్ట్రిబ్యూటర్ నుంచి నిర్మాతగా మారిన తన ప్రయాణాన్ని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ఎటువంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా, కేవలం వ్యాపార దృష్టితో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆయన, పట్టుదల, నిజాయితీ, అపారమైన సినిమా అవగాహనతో అంచెలంచెలుగా ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. సినీ ఇండస్ట్రీలోకి డిస్ట్రిబ్యూటర్‌గా కొనసాగుతున్నప్పుడే సినిమా విజయావకాశాలను అంచనా వేసే సామర్థ్యం తనకు వచ్చిందని దిల్ రాజు తెలిపారు. 26–27 ఏళ్ల వయసులోనే, ఉదయం షో చూసి ఏ సినిమా ఆడుతుందో, ఏది ఆడదో చెప్పగలిగే నైపుణ్యం తనకు అలవడిందని ఆయన గుర్తుచేసుకున్నారు. కేవలం ఇతరులు తీసిన సినిమాలను పంపిణీ చేయడమే కాకుండా, తన సొంతంగా సినిమాలు నిర్మించి విడుదల చేయాలనే ఆలోచన అప్పుడే పుట్టిందని, నాగార్జున, అల్లు అరవింద్, అశ్వనీదత్ లాంటి స్టార్ నిర్మాతల పనితీరును పరిశీలించడం ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.నిర్మాతగా మారడానికి ముందు, దిల్ రాజుకు అనేక వైఫల్యాలు ఎదురయ్యాయి. 1996లో హర్షిత ఫిలిమ్స్ బ్యానర్‌పై మూడు సినిమాలను పంపిణీ చేసి భారీ నష్టాలను చవిచూశారు. దాదాపు 80 లక్షల రూపాయలు కోల్పోయి, అప్పుల్లో కూరుకుపోయారు. ఆ సమయంలో ఆటోమొబైల్ వ్యాపారానికి తిరిగి వెళ్లి అప్పులు తీర్చుకోవాలని కూడా ఆలోచించారు. ఈ కష్టకాలంలోనే, కాస్ట్యూమ్ కృష్ణ నిర్మించిన అరుంధతి సినిమాకు 36 లక్షల కమిట్‌మెంట్ ఇచ్చారు. సినిమా విడుదల రోజున 34 లక్షలు మాత్రమే చెల్లించగలిగారు. సినిమా డిజాస్టర్ అయినా, మిగిలిన 2 లక్షలను వెళ్లి కాస్ట్యూమ్ కృష్ణకి చెల్లించి తన కమిట్‌మెంట్‌ను నిలబెట్టుకున్నారు. ఈ నిజాయితీ, కమిట్‌మెంట్‌కు కట్టుబడి ఉండడమే ఆయన కెరీర్‌ను ఒక మలుపు తిప్పింది. కాస్ట్యూమ్ కృష్ణ, కన్నడ రీమేక్ అనురాగ సంగమం ఆధారంగా జగపతిబాబుతో పెళ్లి పందిరి సినిమాను ప్రారంభించనున్నారని దిల్ రాజుకు తెలిపారు. మొదట తన అన్నయ్య సినిమా రంగంలోకి తిరిగి రావడానికి ఒప్పుకోనప్పటికీ, పెళ్లి పందిరి సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకంతో శిరీష్, లక్ష్మణ్‌లతో పాటు తన చిన్న అన్నయ్యను ఒప్పించారు. సినిమా బాగా నచ్చినప్పటికీ, దాన్ని కొనుగోలు చేయడానికి డబ్బు లేకపోవడంతో ఆరు లక్షల అడ్వాన్స్ కోసం ఎంతో కష్టపడ్డారు. చివరికి, దుకాణంలో ఉన్న డబ్బు, స్నేహితుల సాయంతో 3 లక్షలు సమకూర్చి, మిగిలిన 3 లక్షలను వారం రోజుల్లో ఏర్పాటు చేసి మొదటి వాయిదాను చెల్లించారు. ఆర్థికంగా మరింత సహాయం కోసం చాలా మందిని సంప్రదించినా నిరాశే ఎదురైంది. అప్పుడే ఎం.ఎస్.రెడ్డి నుంచి పార్టనర్‌షిప్ కోసం పిలుపు వచ్చింది. ఎం.ఎస్.రెడ్డి లాంటి దిగ్గజ నిర్మాత తనతో భాగస్వామ్యం కోరడం దిల్ రాజుకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఎం.ఎస్.రెడ్డి సహకారంతో పెళ్లి పందిరి సినిమాకు మిగిలిన పెట్టుబడి సమకూరింది. విడుదల రోజున కొన్ని సమస్యలు ఎదురైనా, ఎం.ఎస్.రెడ్డి పలుకుబడితో నైజాం ప్రాంతంలో సినిమా విడుదలైంది. ఊహించని విధంగా పెళ్లి పందిరి చిత్రం సూపర్ హిట్ అయ్యింది. ఇది దిల్ రాజు జీవితంలో ఒక పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. తన నిజాయితీ, కమిట్‌మెంట్ వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన నమ్మారు. దిల్ సినిమాతో నిర్మాతగా మారిన దిల్ రాజు.. 24 క్రాఫ్ట్‌లోనూ భాగమై.. ఆర్య, భద్ర, బొమ్మరిల్లు, మున్నా, కొత్త బంగారు లోకం లాంటి అనేక విజయవంతమైన చిత్రాలతో కొత్త దర్శకులను పరిచయం చేశారు.

# సౌతాఫ్రికా టూర్ కోసం భారత మహిళల జట్టు ప్రకటన..



## - ఇద్దరు కొత్త ప్లేయర్లకు ఛాన్స్

**మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ 2026 సందడి దేశవ్యాప్తంగా మొదలవుతున్న వేళ, బీసీసీఐ ఒక కీలక ప్రకటన చేసింది. పురుషుల ఐపీఎల్ ఫీవర్ ఒకవైపు కొనసాగుతుండగానే, మరోవైపు భారత మహిళల క్రికెట్ జట్టు సౌతాఫ్రికా పర్యటనకు సిద్ధమైంది. ఏప్రిల్ 2026లో జరగనున్న ఈ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన టీమిండియాను బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టుకు ఎప్పటిలాగే స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనున్నారు. ఈ పర్యటనలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. భారత టీ20 జట్టులోకి ఇద్దరు యువ క్రీడాకారిణులు తొలిసారిగా ఎంపికయ్యారు. వారు కశ్వి గౌతమ్, అనుష్క శర్మ. వీరిద్దరూ డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రతిభను కనబరచడం వల్ల సెలెక్టర్లు వారిని జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. ఈ కొత్త రక్తంతో జట్టు మరింత ఉత్సాహంగా కనిపిస్తోంది. వీరితో పాటు సీనియర్ ఆటగాళ్లు స్మృతి మంధాన, షెఫాలీ వర్మ తమ మెరుపులతో సౌత్ ఆఫ్రికా బౌలర్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారు.

**సౌతాఫ్రికా పర్యటనకు భారత జట్టు (15 మంది సభ్యులు):** బీసీసీఐ ఎంపిక చేసిన ఈ 15 మంది సభ్యుల జట్టులో అనుభవం, యువత కలయిక కనిపిస్తోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్, అరుంధతి రెడ్డి, రేణుక ఠాకూర్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్, కశ్వి గౌతమ్, భారతి ఫుల్మాలి, ఉమా ఛెత్రి, అనుష్క శర్మ.

సౌతాఫ్రికా పర్యటన పూర్తి షెడ్యూల్ : మొత్తం 5 టీ20ల సిరీస్ ఏప్రిల్ 17 నుంచి ప్రారంభం కానుంది. వివిధ నగరాల్లో జరిగే ఈ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి టీ20: ఏప్రిల్ 17 – దర్బన్, రెండో టీ20: ఏప్రిల్ 19 –దర్బన్, మూడో టీ20: ఏప్రిల్ 22 –జోహన్నెస్‌బర్గ్ నాలుగో టీ20: ఏప్రిల్ 25 –జోహన్నెస్‌బర్గ్, ఐదో టీ20: ఏప్రిల్ 27 –బెనోని, సన్నద్ధం అవుతున్న టీమిండియా భారత మహిళల జట్టు ప్రస్తుతం ఉన్న ఫామ్ చూస్తుంటే సౌతాఫ్రికా గడ్డపై సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా దర్బన్, జోహన్నెస్‌బర్గ్ వంటి వేగవంతమైన పిచ్‌లపై మన బౌలర్లు రేణుక ఠాకూర్, శ్రేయాంక పాటిల్ ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ సీజన్ మధ్యలో ఈ సిరీస్ రావడం వల్ల క్రికెట్ ప్రేమికులకు పగలు ఐపీఎల్, సాయంత్రం భారత్ అంతర్జాతీయ మ్యాచ్‌లతో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ లభించనుంది.

# ధోనీ టీమ్ కోసం ఆస్ట్రేలియా పేసర్ త్యాగం




**మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ అంటే కేవలం భారతీయులకే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెటర్లకు ఒక కల. గత 18 ఏళ్లుగా ఎంతో మంది విదేశీ ఆటగాళ్లు ఈ లీగ్ ద్వారా స్టార్‌లుగా ఎదిగారు. కోట్లలో సంపాదన, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుండటంతో ఐపీఎల్‌లో ఒక్క మ్యాచ్ ఆడినా చాలనుకునే వారు ఎందరో ఉన్నారు. అయితే, ఒక ఆస్ట్రేలియా ఆటగాడు మాత్రం ఐపీఎల్ కోసం ఏకంగా లక్షల రూపాయల నష్టాన్ని భరించడానికి కూడా సిద్ధపడ్డాడు. ఆ ఆటగాడే లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) మేనేజ్‌మెంట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గాయం కారణంగా టోర్నీ నుంచి తప్పుకున్న ఆస్ట్రేలియా పేసర్ నాథన్ ఎల్లిస్ స్థానంలో మరో ఆసీస్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్‌ను జట్టులోకి తీసుకుంది. మంగళవారం మార్చి 24న ఐపీఎల్ అధికారికంగా ఈ విషయాన్ని ధృవీకరించింది. పొడవైన ఆకారం, గంటకు 145 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న జాన్సన్ గతంలో గుజరాత్ టైటాన్స్, కేకేఆర్ జట్లకు కూడా ప్రాతినిధ్యం వహించాడు.ఈ డీల్‌లో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. సీఎస్‌కే కోసం సంతకం చేయడం వల్ల స్పెన్సర్ జాన్సన్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. వాస్తవానికి పాకిస్థాన్ సూపర్ లీగ్ (రూూ 2026) కోసం క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టు జాన్సన్‌ను 5.6 కోట్ల పాకిస్థానీ రూపాయలకు (సుమారు రూ.1.87 కోట్లు) ఒప్పందం చేసుకుంది. అయితే ఐపీఎల్ నుంచి పిలుపు రావడంతో ఆయన పీఎస్ఎల్ నుంచి తప్పుకున్నాడు. సీఎస్‌కే ఆయనను కేవలం రూ.1.5 కోట్ల బేస్ ప్రైస్‌కే సైన్ చేసింది. అంటే ఐపీఎల్ ఆడటం కోసం ఆయన సుమారు రూ.37 లక్షల ఆదాయాన్ని వదులుకున్నాడన్నమాట.

**ఎందుకీ రిస్క్? :** డబ్బు తక్కువైనా ఐపీఎల్‌ను ఎంచుకోవడానికి ప్రధాన కారణం ఈ లీగ్ ఇచ్చే ఎక్స్‌పోజర్. పీఎస్ఎల్ కంటే ఐపీఎల్ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వీక్షిస్తారు. పైగా చెన్నై సూపర్ కింగ్స్ లాంటి సక్సెస్‌ఫుల్ టీమ్ లో ఆడటం వల్ల తన కెరీర్ మరింత పుంజుకుంటుందని జాన్సన్ భావిస్తున్నాడు. ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజం నీడలో ఆడటం ద్వారా లభించే అనుభవం రూ.37 లక్షల కంటే ఎంతో విలువైనదని ఆయన నిర్ణయం చెబుతోంది. పైగా వచ్చే ఏడాది మెగా వేలం లాంటివి ఉంటే, సీఎస్‌కేలో మంచి ప్రదర్శన ఇస్తే తన డిమాండ్ రెట్టింపు అవుతుందని ఆయన ఆశ.

**సీఎస్‌కే బౌలింగ్ విభాగం బలోపేతం :** స్పెన్సర్ జాన్సన్ రాకతో సీఎస్‌కే బౌలింగ్ ఎటాక్ మరింత పటిష్టంగా మారింది. ముఖ్యంగా ఎడమ చేతి వాటం బౌలర్ కావడంతో ఆయన పవర్ ప్లే, డెత్ ఓవర్లలో వైవిధ్యాన్ని చూపగలడు. మతీషా పతిరానా, దీపక్ చాహర్ వంటి బౌలర్లతో కలిసి జాన్సన్ ప్రత్యర్థులను కట్టడి చేయనున్నాడు. చెన్నై పిచ్ స్లోగా ఉన్నప్పటికీ, జాన్సన్ తన హైట్ అడ్వాంటేజ్‌తో అదనపు బౌన్స్‌ను రాబట్టగలడు. మార్చి 30న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌లో జాన్సన్ తన మొదటి మ్యాచ్ ఆడే అవకాశం ఉంది.